క్లుప్తంగా

నేడు ప్రధాని సందేశం

తుక్కుగూడ : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 'మేరా బూత్ సబ్సే మజ్బూత్ మస్బూత్' కార్యక్రమంలో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పోలింగ్ బూత్‌స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి ఉ.10 గంటలకు ప్రసగించడం జరుగుతుందని ఆపార్టీ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ వి.సుధాకర్ శర్మ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందేశం పోలింగ్ బూత్‌స్థాయి కార్యకర్తలు వినడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి బూత్‌లో తగు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రధానమంత్రి సందేశం ఇవ్వడం జరుగుతుందన్నారు. బీజేపీ శ్రేణులు పార్టీ చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ యాత్ర ద్వారా ఇంటింటికీ తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు.

ఏబీవీపీ బంద్ ప్రశాంతం



నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు

కందుకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీవీపీ నగర కార్యదర్శి అనేగొని సాయికిరణ్ విమర్శించారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండలంలోని పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల నియామకం చేపట్టకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 15 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ఎస్.వంశీ, ఆర్.అమరేందర్, కొర్ర రాకేష్, విజేందర్, భానుప్రకాష్, ప్రశాంత్, వేణు, ప్రణయ్, శివకుమార్ పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యర్థాలను తరలించాలి

దిల్‌సుఖ్‌నగర్: రామకృష్ణాపుర డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తీసిన డ్రైనేజీ వ్యర్థాలను తరలించకపోవడంతో దుర్గంధంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఎన్టీఆర్‌నగర్, మార్గదర్శికాలనీ తదితర కాలనీలలో డ్రైనేజీ శుభ్రం చేసిన సిబ్బంది అందులోంచి తీసిన వ్యర్థాలను రోడ్డుపైనే వదిలేస్తున్నారు. అందులోంచి వచ్చే దుర్వాసనతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీ లోంచి తీసిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా



దిల్‌సుఖ్‌నగర్: జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో నారాయణ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ఓపెన్ క్యాటగిరిలో నాగిరెడ్డి బాలజీ రెడ్డి 9వ ర్యాంకు సాధించాడని, 3000లోపు 32 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచారని నారాయణ హైస్కూల్ ఎల్‌బీనగర్ సీఓ స్కూల్ డీన్ మదనాచారి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఓపెన్‌టాప్ జీపులో ఊరేగించారు. ఈ సందర్భంగా మదనాచారి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడ్పాటుతో లక్షల మందితో మేటిగా నిలిచారని తెలిపారు.

రాంపూర్‌లో హరితహారం



మొక్కలు నాటుతున్న ఉపాధి కూలీలు

తలకొండపల్లి: నాటిన ప్రతి మొక్కను బతికించుకోవాలని సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ శివారులో హరితహారంలో భాగంగా సోమవారం ఉపాధిహామీ కూలీలతో కలిసి సర్పంచ్ మొక్కలు నాటారు. ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ, కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

తలకొండపల్లి: గ్రామంలో అంతర్గత రహదారులు, మురుగు కాల్వలు, వాటర్ ట్యాంక్‌ల వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ స్వప్న అన్నారు. మండల పరిధిలోని చెన్నారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ నిధులతో డ్రైనేజీ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరలక్ష్మీ, వార్డు సభ్యులు జ్యోతి, మల్యానాయక్, సునీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్‌నాయక్, హెచ్‌ఎం కొండల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, భాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు క్యూ

- ఇప్పటికే మొదటి సంవత్సరంలో 118 మంది విద్యార్థులు చేరిక
- చకచకా సాగుతున్న భవన నిర్మాణ పనులు

మీర్‌పేట: జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు క్యూ కడుతున్నారు. మీర్‌పేటతో పాటు అల్మాస్‌గూడ, బడంగ్‌పేట, నాదర్‌గుల్, బాలాపూర్ పరిసర ప్రాంతాల నుంచి గతంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం నగరంలోని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి అధిక ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడేవారు. స్థానికంగా ఉండే విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ గత విద్యా సంవత్సరం మీర్‌పేట సిర్లాహిల్స్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జూనియర్ కళాశాల నిర్మాణం చేపట్టింది. దీంతో గత విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అధిక సంఖ్యలో మొదటి సంవత్సరంలో విద్యార్థులు చేరారు.

విద్యార్థుల క్యూ...

ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులు అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకున్నారు. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ గ్రూప్-28, బైపీసీ-14, సీఈసీ-53, ఎంఎల్‌టీ-07 విద్యార్థులు, అలాగే, తెలుగు మీడియం ఎంపీసీ-01, బైపీసీ-03, సీఈసీ-07, ఎంఎల్‌టీ-5 మంది విద్యార్థులు చేరారు. ఇప్పటి వరకు అన్ని గ్రూపులకు సంబంధించి 118 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. అధికంగా అడ్మిషన్లలో జిల్లాలో మీర్‌పేట జూనియర్ కళాశాల 5వ స్థానంలో ఉండడం విశేషం. మొదటి, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 233 మంది ఉన్నారు.



మీర్‌పేట జూనియర్ కళాశాల

చేరికలు మరింత పెరిగే అవకాశం

మొదటి సంవత్సరంలో ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో చేరికలు అయ్యాయి. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే, కళాశాలకు శాశ్వత భవనం కోసం ప్రభుత్వం రూ.1 కోటి 35 లక్షల నిధులను మంజూరు చేసింది. ప్రస్తుతం భవనం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే భవనం అందుబాటులోకి వస్తుంది. కామర్స్, ఎంఎల్‌టీ అధ్యాపకుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా నియమిస్తామని హామీ ఇచ్చారు.

–జి.సైదులు, ప్రిన్సిపాల్

అడ్డగోలుగా కార్పొరేట్ దోపిడీ

బీజేపీ నేత శ్రీరాములు యాదవ్

బడంగ్‌పేట్: కార్పొరేట్ సంస్థలు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పట్టించుకోవడం లేదని బీజేపీ మహేశ్వరం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ఆరోపించారు. సోమవారం శ్రీరాములు ఆధ్వర్యంలో గడప గడపకూ జన్ సంపర్క్ అభియాన్ యాత్రలో భాగంగా బడంగ్‌పేటలోని పలు డివిజన్‌ల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బడంగ్‌పేట చౌరస్తాలో అందెలకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ.. బడంగ్‌పేట కార్పొరేషన్ నుంచి పోయే నిధులు ఎక్కువ.. వచ్చే నిధులు తక్కువ అని దుయ్యబట్టారు. ప్రభుత్వ బడులు తెరిచి పక్షం రోజులు కావస్తున్న నేటికి పుస్తకాలు, దుస్తులు సరైనా మౌలిక సదుపాయాలు కల్పించడంలో మంత్రి సబితారెడ్డి విఫలమయ్యారని మండిపడ్డారు. పాఠశాలల్లో వెంటనే మౌలిక సౌకర్యాలు కల్పించాల ని కోరారు. కార్యక్రమంలో పార్టీ బడంగ్‌పేట కార్పొ రేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు జంగయ్య, మల్లేశ్, బడంగ్ పేట కార్పొరేటర్లు రమాదేవి, అనితా, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనా,సునిత,అమితా, మాధురి, పద్మా, లక్ష్మా రెడ్డి, శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



అందెలకు హారతులు పడుతున్న మహిళలు

ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

బీజేపీ ఫ్లోర్ లీడర్ శివకుమార్

తుక్కుగూడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని బీజేపీ తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వై.శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల 4వ వార్డులో మహాజన్ సంపర్క్ అభియాన్ యాత్రలో భాగంగా ఇంటింటా బీజేపీ కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదేళ్ల కాలంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమం చేపట్టమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వెంకటాచారి, నర్సింహ్మ, భిక్షపతి, సీయోధ్దన్, మహేందర్, దశరథ, రవీందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర పథకాలపై ప్రచారం చేస్తున్న నాయకులు

ఉచితంగా మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలి

పహాడీషరీఫ్: అన్ని వర్గాల ప్రార్థనా మందిరాలకు ఉచితంగా మంచినీటి కనెక్షన్లు ఇవ్వాలని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అఫ్జల్, ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్‌లు కోరారు. ఈ మేరకు సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రం సర్వమతాల సమ్మేళనంగా సీఎం కేసీఆర్ అభివర్ణిస్తుంటారని..అలాంటి మన రాష్ట్రంలో మజీద్‌లు, దేవాలయాలు, చర్చీలకు ఉచితంగా మంచినీటి కనెక్షన్ ఇవ్వాలన్నారు. ఆధ్యాత్మికతకు ప్రార్థన మందిరాలకు వచ్చే భక్తజనం దాహం తీర్చేందుకు జలమండలి అధికారులు నిర్ణయం తీసుకోవాలన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీకి కనెక్షన్లు ఇప్పించేందు కు చైర్మన్, కమిషనర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

గట్టుఇప్పలపల్లి గ్రామస్తుల పాదయాత్ర

మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్

తలకొండపల్లి: గట్టు ఇప్పలిపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ గ్రామస్తులు, స్థానిక నాయకులు సోమవారం గట్టుఇప్పలపల్లి నుంచి తలకొండపల్లి మండల కేంద్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ మేరకు తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేణురెడ్డి, యాదయ్య, చంద్రయ్య, సాయిరాం, మచ్చెందర్, పర్వత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

సంఘం నాయకులు ధనంజయ్

తుక్కుగూడ: ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లను అవమానపర్చేలా దూషించడం సరికాదన్నారు. కేసీఆర్ స్పందించి కౌశిక్‌రెడ్డిని పదవీ నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్య ం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు విక్రమ్, యాదగిరి, నవీన్, కిరణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మహిళపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు



సదస్సులో మాట్లాడుతున్న రవీంద్రాచారి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి

మీర్‌పేట: మహిళల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రాచారి డిమాండ్ చేశారు. మీర్‌పేట లెనిన్‌నగర్‌లోని బాలాపూర్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహిళా సదస్సుకు రవీంద్రాచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మహిళలపై రోజు రోజుకూ దాడులు, లైంగిక వేధింపులు పెరిగాయన్నారు. దేశానికి పతకాలు సాధించిన రెజ్లర్లపై జరిగిన లైంగిక దాడిని ఖండిస్తూ వారి పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. అలాగే, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సదస్సుకు హాజరైన మహిళలంతా డిమాండ్ చేశారు. సీపీఐ మహిళా నాయకురాలు రజియాబేగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి వెంకటరమణారెడ్డి, మహిళా కార్యదర్శి వాణి, లక్ష్మమ్మ, సుజాత, డి.పద్మ, నాయకులు నరేందర్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే కుట్ర



నిరసన చేస్తున్న ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు

ఏబీవీపీ నాయకుడు రాఘవేందర్

మహేశ్వరం: ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం కొమ్ముకాస్తుందని ఏబీవీపీ మహేశ్వరం నగర కార్యదర్శి జమాల్‌పూర్ రాఘవేందర్ పేర్కొన్నారు. సోమవారం ఏబీవీపీ కమిటీ పిలుపు మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మన ఊరు–మన బడి కార్యక్రమం నిధులు వెంటనే విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి, ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజేష్, వంశీ, స్వామి, యశ్వంత్ పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం

దేప భాస్కర్ రెడ్డి

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వాదే ముస్తఫా బస్తీలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర సమస్యలను స్థానిక మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాన్ని ఆనుకొని ఉన్న వాదే ముస్తఫా బస్తీలో కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీలులేని రహదారులుండడం బాధాకరమన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు ఈ బస్తీలను చూసి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇళ్ల ముందు పారుతున్న మురుగుతో ఇక్కడి బస్తీవాసులు వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యూసుఫ్ ఖాద్రీ, ఎం.ఎ.బారీ, మన్న రవికుమార్, ధన్‌రాజ్ గౌడ్, పున్న గణేష్, ఫజిల్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



వాదే ముస్తఫాలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దేప భాస్కర్‌రెడ్డి

పనులు వేగవంతం చేయండి

పనులు వేగవంతం చేయండి

హుడాకాంప్లెక్స్: కాలనీల్లో నెలకొన్న మురుగు సమస్యలు పరిష్కరించాలని మహేశ్వరం నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి కోరారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధి కృష్ణానగర్ కాలనీలో నెలకొన్న మురుగు, వరదనీటి సమస్యను సోమవారం జలమండలి డీజీఎం సరితకు వివరించారు. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ పొంగి రోడ్డు మీదకు వస్తుందని, కాలనీవాసుల సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వివరించారు. వర్షాకాలం, పండగలు సమీపిస్తున్నందున మురుగు సమస్య పరిష్కరించి సీసీరోడ్డు పనులు ప్రారంభించాలని అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌని శ్రీనివాస్‌గౌడ్, ఖిల్లా మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు రాగం సునీల్‌యాదవ్, కడారి రాజు యాదవ్, ఫయాజ్, గుఫ్రాన్, కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్, కృష్ణాచారి, అనంతయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానగర్ కాలనీలో పర్యటిస్తున్న కొండల్‌రెడ్డి

హామీలను విస్మరించిన బీఆర్ఎస్ సర్కార్

రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

యాచారం: మోసపూరిత హామీలతో సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి రావడానికి చూస్తున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, దళితబంధు పథకం కింద నగదు, గొర్రెల పంపిణీ తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం యాచారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతుసంఘం నేతలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు, హామీ ఇచ్చి కేసీఆర్ వాటిని విస్మరించారన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, బాషయ్య, పుష్ప, చందునాయక్, జంగయ్య, వినోద్ పాల్గొన్నారు.



డీటీకి వినతిపత్రం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి, నాయకులు

ముగిసిన రాజశ్యామల మహాయాగం



బండి సంజయ్‌కి తీర్థప్రసాదాలు అందజేస్తున్న వీరేందర్‌గౌడ్, అర్చకులు

తుక్కుగూడ: విశ్వ కల్యాణ సంక్షేమం కోసం మాజీ హోంశాఖ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్‌లో చేపట్టిన చతురాయతన శతచండీ సహిత రాజశ్యామలా మహాయాగం సోమవారం ముగిసింది. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ యాగం చివరి రోజున వేదపండితులు శతచండీ మహాయాగం, పూర్ణహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యాగానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్, మాజీ ఎంపీలు విజయశాంతి, ఏపీ జితేందర్‌రెడ్డి, డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే నందేశ్వర్‌గౌడ్, బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, రాష్ట్ర నాయకులు సుధాకర్‌శర్మ, ప్రేమేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సంగప్ప, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, సామ రంగారెడ్డిలు హాజరై అమ్మవారి దర్శనం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంశాఖ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, కుటుంబ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించాలి

ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలలు బంద్

తలకొండపల్లి: ఏబీవీపీ తెలంగాణ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఏబీవీపీ నగర కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు, గట్టుఇప్పలపల్లి, చంద్రధన తదితర గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలను సోమవారం బంద్ చేయించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. మన ఊరు–మన బడి కింద మంజూరైన పాఠశాలల నిధులను వెంటనే మంజూర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో.. విద్యార్థులకు త్వరగా బుక్స్, యూనిఫామ్‌లను అందజేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు భరత్, నాగరాజు, గిరి, శివ, భరత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



తలకొండపల్లి: పాఠశాలలను బంద్ చేయించి, మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు..

ఆమనగల్లు: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాలల బంద్ ఆమనగల్లు పట్టణంలో సోమవారం విజయవంతమైంది. స్థానిక పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఏబీవీపీ ఆధ్వర్యంలో మూసివేయించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. సరైన వసతులు లేక ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు భరత్, మల్లేశ్, స్థానిక నాయకులు నరేశ్‌గౌడ్, సాయి, తరుణ్‌నాయక్, అంజి, శివ, మల్లేశ్, సుమన్‌నాయక్, శివాచారి, బద్రు, సునీల్, శివ, శంకర్, రాకేశ్ పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నిరసిస్తూ సోమవారం ఏబీవీపీ నాయకులు యాచారం మండలంలో నిరసన తెలిపారు. యాచారం, చింతపట్ల, నక్కర్తమేడిపల్లి, నందివనపర్తి, గునగల్, నల్లవెల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలలను బంద్ చేయించారు. ఏబీవీపీ నాయకులు బీరప్ప, మహేష్, సాయి, వీరేష్, గణేష్, సిద్దు పాల్గొన్నారు.

ఇబ్రహీంపటంలో..

ఇబ్రహీంపట్నం: ఏబీవీపీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఇబ్రహీంపటంలో పాఠశాలల బంద్ విజయవంతం అయింది. ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ వంగ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగాన్ని వ్యాపార ధోరణితో చూసే ప్రైవేట్ విద్యాసంస్థలు సామాన్యులను దోపిడీకి గురిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, టీచర్ల కొరత తదితర సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు సాయిధన్‌రాజ్, శివకృష్ణ, జగదీశ్, సందీప్, మహేందర్, పవన్, శ్రీకాంత్, వంశీ, రామాంజనేయులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన పాఠశాలల బంద్ కార్యక్రమం మండల కేంద్రంలో విజయవంతమైంది. మండల కేంద్రంలోని ప్రైవేట్, ప్రభుత్వం పాఠశాలలను ఏబీవీపీ నాయకులు బంద్ చేయించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, నాయకులు శ్రీకాంత్, సందీప్, శ్రీకాంత్, కరుణాకర్, భరత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

యాచారం: మండల పరిధిలోని గునుగల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన తోటిరెడ్డి జయశ్రీ, నర్సిరెడ్డి దంపతులు రూ. 20వేల విలువచేసే నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. వారి తల్లితండ్రులు పర్వత్‌రెడ్డి, పద్మమ్మ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న జయశ్రీ, నర్సిరెడ్డి